నిర్వాసితులకు నష్ట పరిహారం అందించాలి

ప్రజాశక్తి - సీతానగరం

పురుషోత్తపట్నం నిర్వాసిత రైతులకు ఇప్పటికైనా నష్టపరిహారం అందించాలని రామచంద్రాపురం గ్రామానికి చెందిన కలగర బాలకృష్ణ కోరారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. కాని నేటికీ ఒక్క రూపాయి కూడా అందించలేదన్నారు. నిర్వాసిత రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబే హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని కోరారు. నష్టపరిహారం అందక, భూములు లేక రైతులు కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

నాణ్యమైన విద్య..మిథ్య

- 'ప్రయివేటు'పై పర్యవేక్షణ కరువు అరకొర
- ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధుల కొరత
- నాక్ గుర్తింపు లేని విద్యాసంస్థలు ఎన్నో
- యుజిసి లక్ష్యాలకి తూట్లు

కాకినాడ లోని ఓ ప్రయివేటు కళాశాలలో కిక్కిరిసి కూర్చొన్న విద్యార్థులు(ఫైల్)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

నాణ్యమైన ఉన్నత విద్య మిథ్యగానే మారుతోంది. పలు ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు సమస్యల నడుమే చదువులు సాగిస్తున్నారు. ముఖ్యంగా ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు వ్యాపారమే పరమావధిగా భావిస్తూ నానాటికి విద్యా ప్రమాణాలను దిగజారుస్తున్నారు. విద్యార్థి దశలో వారి ఉద్యోగావకాశాలకి ఉన్నత విద్య ఎంతో ముఖ్యం. అటువంటి ఉన్నత విద్య నాణ్యతా ప్రమాణాల ప్రకారం అందని దుస్థితి ఏర్పడింది. ముఖ్యంగా కళాశాలల్లో కనీస సౌకర్యాలు కనిపించడం లేదు. ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారు. ఉన్నత విద్యలో నాణ్యతను పెంచి నైపుణ్యమైన మానవ వనరుల అభివృద్ధి చేయాలని విశ్వవిద్యాలయ నిధుల మంజూరు సంస్థ (యుజిసి) లక్ష్యంగా పెట్టుకున్నా అది నెరవేరడం లేదు. యుజిసి లక్ష్యాలకు ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాలు తూట్లు పొడుస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదు. ఈ నేపథ్యంలో దేశంలో ఉన్నత విద్య అందిస్తున్న విద్యా సంస్థలన్నీ తప్పనిసరిగా జాతీయ మదింపు, గుర్తింపు సంస్థ(నాక్) గుర్తింపు పొందాలని యుజిసి, ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ) గతంలో మార్గదర్శకాలు జారీ చేశాయి. కానీ అమలు మాత్రం ఎక్కడా కనరావట్లేదు.

ఆదికవి నన్నయ యూనివర్శిటీ పరిధిలో ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 399 డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్, లా, బీఈడీ, ఫార్మసీ ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు ఉన్నాయి. వీటిలో 46 మాత్రమే న్యాక్ గుర్తింపు పొందాయి. మిగిలిన కళాశాలలు అసౌకర్యాల చెరలో కొట్టుమిట్టాడుతుండగా గుర్తింపుకు దూరంగా ఉన్నాయి.

అరకొర సౌకర్యాలే గతి

ప్రభుత్వ కళాశాలల్లో సైతం మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. సెట్, నెట్‌లలో క్వాలిఫై అయిన అధ్యాపకులను మాత్రమే నియమించాలి. కానీ పలు కళాశాలల్లో గెస్ట్, కాంట్రాక్ట్ అధ్యాపకులే బోధిస్తున్నారు. 80 శాతం రెగ్యులర్ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాకినాడ జిల్లాలో ఆరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, రెండు ఎయిడెడ్ కాలేజీలు ఉండగా 220 మంది రెగ్యులర్ అధ్యాపకులు ఉండాలి. ప్రస్తుతం 85 ఖాళీలు ఉండగా వీటి స్థానంలో పార్ట్ టైం అధ్యాపకులను నియమించి బోధన సాగిస్తున్నారు. కొన్ని చోట్ల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. సరైన ల్యాబులు, లైబ్రరీలు అందుబాటులో లేవు. మరుగుదొడ్ల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బాలికల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో కనీస సౌకర్యాలు కరువవుతున్నాయి. కాకినాడలోని పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మొదటి, రెండు, మూడు సంవత్సరాల్లో అన్ని గ్రూపుల్లో 3,500 మంది చదువుకుంటున్నారు. ఇక్కడ సరిపడా తరగతి గదులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపకులు లేరు. మరుగుదొడ్లు, ల్యాబ్, లైబ్రరీ, త్రాగునీరు సమస్యలున్నాయి. అలాగే కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం, తుని వంటి ప్రాంతాల్లో పలు ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో సైతం ఇరుకు గదుల్లోనే బోధన సాగిస్తున్నారు. నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు.

భారీగా ఫీజులు వసూలు చేస్తున్నా...

పలు ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయి. కాని విద్యాసంస్థల్లో సౌకర్యాలు పట్ల కనీస శ్రద్ధ చూపడం లేదు. దీంతో అరకొర సౌకర్యాల నడుమ విద్యార్థులు చదువులను పూర్తి చేస్తున్నారు. ఉన్నతాధికారుల నియంత్రణ కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 80 శాతం ప్రయివేటు విద్యాసంస్థల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

న్యాక్ గుర్తింపు ఇలా...

న్యాక్ ఉన్నత విద్యాసంస్థలను మదింపు చేసి తగిన గుర్తింపు జారీ చేస్తుంది. పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను, బోధన, అభ్యసన, మూల్యాంకన పద్ధతులు, పరిశోధన, వినూత్న ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, విద్యార్థుల సంక్షేమం, పరిపాలన, నాయకత్వం, యాజమాన్య పద్ధతులను పరిగణలోకి తీసుకుంటారు. ఈ సంస్థ నియమించిన టీమ్ ఆయా కాలేజీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి 8 కేటగిరీల్లో ఏ ప్లస్‌ప్లస్, ఎ ప్లస్, బి ప్లస్‌ప్లస్, బి ప్లస్, బి, సి, డి గ్రేడ్లు కేటాయిస్తుంది. అయితే ప్రభుత్వం గతేడాది న్యాక్ గుర్తింపు తప్పనిసరి అని ప్రకటించినా పలు యజమాన్యాలు ఈ విషయంలో నిబంధనలు ఏ మాత్రం పాటించడం లేదు. ఈ నేపథ్యంలో అర్హత గల అధ్యాపకులను నియమించి, మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజులు క్రమబద్ధీకరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు

కందుకూరి జయంతి, వర్ధంతులను

అధికారికంగా నిర్వహించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నవయుగ వైతాళికుడు, సంస్కరణోద్యమ ఖద్దరి కందుకూరి వీరేశలింగం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్ చేశారు. బుధవారం కందుకూరి వీరేశలింగం 177వ జయంతిని పురస్కరించుకుని రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ వద్ద నున్న వీరేశలింగం విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖుల వర్ధంతి, జయంతులను అధికారికంగా నిర్వహిస్తామంటూ ప్రభుత్వం ఇటీవల జాబితా విడుదల చేసిన విషయం విదితమే. ఈ జాబితాలో కందుకూరికి చోటు కల్పించలేదు. ఈ నేపథ్యంలో విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని శ్యామల సెంటర్ నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకు నిరసనగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడారు. ఈనెల 11న రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించే ప్రముఖ జయంతులు, వర్ధంతుల జాబితాను విడుదల చేసిందన్నారు. ఆ జాబితాలో సమాజసంస్కరణకు పాటుపడిన ముఖ్యుల్లో కందుకూరి వీరేశలింగం ఒకరన్నారు. అలాంటి కందుకూరికి జాబితాలో చోటు లేకపోవడం చాలా విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 'రంగస్థలం దినోత్సవం' పేరుతో ఆయన జయంతిని చేపడుతున్నారన్నారు. వీరేశలింగం నాటక రచయిత మాత్రమే కాదన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆ నాడే మూఢనమ్మకాలు, మహిళలు, తక్కువ కులాలపై వివక్షతను వ్యతిరేకించి పోరాడిన చైతన్య దారి వివేకశీలి అని అన్నారు. స్త్రీవిద్య కోసం మొట్టమొదటగా పాఠశాలను ఏర్పాటు చేసిన విద్యాదాత అన్నారు. ఆయన మొట్టమొదట వితంతు వివాహాలను జరిపించారని గుర్తు చేశారు. వివేకవర్ధని పత్రికను ప్రారంభించి సంపాదకుడిగా వ్యవహరించారన్నారు. సాహిత్య శాస్త్రం, సైన్స్, బయాలజీ ఇలా అనేక అంశాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా అందించడం కోసం తెలుగులో అనువదించి పిల్లలకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయుడు అని కొనియాడారు. వీరేశలింగం జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలన్నారు. తద్వారా రాబోయే తరాలకు వీరేశలింగం పోరాటం వారసత్వాన్ని, ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.పవన్, ఎస్ఎస్.మూర్తి, కెఎస్వి.రామచంద్రరావు, కె.రామకృష్ణ, మహిళా సంఘం నాయకులు జరీనా, యువజన సంఘం నాయకులు వి.రాంబాబు, రాజేష్, సుధ, విద్యార్థి సంఘ నాయకులు భాస్కర్, రాజా, జ్యోతి, జోసఫ్, కనక, నాగచైతన్య, సాహితీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మే 10న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - కొవ్వూరు

మే 10న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తామని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.అనురాధ తెలిపారు. కొవ్వూరులోని జిల్లా కోర్టు హాల్లో బుధవారం శ్రీ రామ్ ఫైనాన్స్ న్యాయవాదులతో ఆమె సమావేశమయ్యారు. పెండింగ్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.రాజీ వల్ల సమయం, నగదు ఆదా ఆదవుతుందని తెలిపారు.

సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - సీతానగరం

పాఠశాలల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ పురంధేశ్వరి అన్నారు. మండలంలోని వెదుళ్లపల్లిలో శ్రీ బొల్లి మున్నియ్య మెమోరియల్ ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించారు. ప్రహరీ, ల్యాబ్, డైనింగ్ హాల్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు. విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి, ప్రయోగాలు చేయడానికి ఈ సైన్స్ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎంఎల్ఎ బత్తుల మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం చాలా ముఖ్యమన్నారు. పాఠశాల అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకారం అందించిన దాతలను అభినందించారు.

ఘనంగా కందుకూరి జయంతి

ప్రజాశక్తి - యంత్రాగం

కందుకూరి వీరేశలింగం జయంతిని జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో కందుకూరి వీరేశలింగం జయంతిని తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్


కడియంలో నాటక కళాకారులను సత్కతరిస్తున్న కళాసమితి నిర్వాహకులు

బిఎల్‌డివిఎన్ఎస్.మూర్తి పాల్గొని మాట్లాడారు. కందుకూరి జీవిత విశేషాలను వివరించారు. ఆయన పనిచేసిన కళాశాలలో చదువుతున్నదుకు గర్వపడాలన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ పి.ఎ.సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలోని దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన మహోన్నత వ్యక్తి కందుకూరి అని అన్నారు. సంస్కృత శాఖ విభాగాధిపతి షేక్ జరీనాబేగం మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం వ్యక్తిత్వాన్ని విద్యార్థులు అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. హిందీ విభాగాధిపతి డాక్టర్ బి.సుబ్బలక్ష్మి మాట్లాడుతూ తెలుగు సాహిత్య ప్రపంచానికి నవయుగ వైతాళికుడు కందుకూరి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎన్.ప్రిస్కిల్లా, కెఎం.సౌందర్యవతి, డాక్టర్ కె.ప్రేమకుమారి, పిబి.జగ్జీవన్, డాక్టర్ పి.శివాజీ, టి.రేవతి, చరిత్ర అధ్యాపకురాలు పి.తులసికుమారి పాల్గొన్నారు.

రాజానగరం : నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం నడయాడిన నేలపై ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ ఎంతో ధన్యులు అని, కందుకూరిని ఆదర్శంగా తీసుకొని సమాజ హితం కోసం జీవించాలని విసి ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం జయంతిని నిర్వహించారు. దీనికి విసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వీరేశలింగం ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని సమాజ సంస్కరణకు కృషి చేశారన్నారు. యువత ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం తెలుగు శాఖ ఆధ్వర్యంలో విసిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జి.సుధాకర్, ప్రిన్సిపల్ డి.జ్యోతిర్మయి,

రాజానగరం నన్నయ యూనివర్శిటీలో కందుకూరికి నివాళులర్పిస్తున్న విసి తదితరులు

తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ తలారి వాసు, డాక్టర్ కెవిఎన్‌డి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కడియం : మహనీయుల త్యాగాలు నేటి యువతకు తెలియాలని ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ అన్నారు. కందుకూరి జయంతిని బుధవారం శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి కళాసేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. కళా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అడపా సుబ్రహ్మణ్యం, చిలుకూరి శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు తోరాటి వసంతరావు నేతృత్వంలో ప్రముఖ నాటక కళాకారులు బొర్రా రామకష్ణ, శీలం సుబ్బారావు, కొప్పిశెట్టి చిన్న వెంకటరావులకు 'కందుకూరి నాటక రత్న' అవార్డుల ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోసిగంటి సత్యవతి, కడియం నీటి సంఘం చైర్మన్ చిక్కాల ఈశ్వరరావు, వివిధ సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

24న ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - కొవ్వూరు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలంటూ ఏప్రిల్ 24న కొవ్వూరు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు పిలుపునిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వల్లేపల్లి నరసింహమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుందర్‌బాబు మాట్లాడారు. ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటామని, సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. అధికారం చేపట్టి

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు సుందర్‌బాబు తదితరులు

పదినెలలైనా నేటికీ హామీని అమలు చేయలేదన్నారు.కార్మిక శాఖ మంత్రికి మూడు సార్లు విన్నవించినా ఎలాంటి స్పందన లేదన్నారు. మంత్రిగా అయిన వెంటనే మొదటి సంతకం భవన నిర్మాణ కార్మికుల ఫైల్‌పైనే పెడతానిని చెప్పి మాట తప్పారన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి సంతకాలు పెట్టకుండా కార్మిక శాఖను నడుపుతున్నారా? అని ప్రశ్నించారు. తమ సంక్షేమ బోర్డులో రూ.4,298 కోట్ల నిధులు ఉన్నాయన్నారు. ఆ నిధులతో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 24న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య, జిల్లా కమిటీ సభ్యులు మాణిక్ రెడ్డి, హరిబాబు, జొన్నల రాంబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'గట్టి' కుటుంబానికి ఎంపీ పురందేశ్వరి పరామర్శ

ప్రజాశక్తి-కడియం

పితృ వియోగంతో బాధపడుతున్న కడియం మండలం బుర్రిలంకకు చెందిన మాజీ సర్పంచ్ గట్టి నరసయ్య, గట్టి సుబ్బారావు కుటుంబ సభ్యులను ఎంపీ పురందేశ్వరి బుధవారం పరామర్శించారు. తొలుత గట్టి సత్యనారాయణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యనారాయణమూర్తి రాజకీయంగా ఎందరికో ఆదర్శనీయులని కొనియాడారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కూటమి నాయకులు ఆకుల శ్రీధర్, మార్గాని సత్యనారాయణ, పుల్లా రామారావు, రత్నం అయ్యప్ప, గెద్దం శివ, పంతం గణపతి, పాటం శెట్టి సూర్యచంద్రరావు, బొరుసు సుబ్రమణ్యం, మల్లు శివ తదితరులున్నారు..

నందిగూడెంలో రెండో దశ రీసర్వే ప్రారంభం

గోపాలపురం : మండలంలోని సంజీవపురం పంచాయతీ పరిధిలోని నందిగూడెంలో రెండవ దశ రీసర్వే భుధవారం ప్రారంభమైంది. కొవ్వూరు ఆర్‌డిఒ రాణి సుస్మిత ఈ సర్వేను ప్రారంభించారు. గ్రామసభ ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నందిగూడెం గ్రామాన్ని పైలెట్ విలేజ్‌గా ఎంచుకున్నామన్నారు. గ్రామంలో ఉన్న 4,300 ఎకరాల భూమిని సర్వే చేస్తారన్నారు. భూమిని 15 బ్లాకులుగా విభజించామన్నారు. ఆరు సర్వే బృందాలు సర్వేలో పాల్గొంటాయన్నారు. దీనికి రైతులందరూ సహకరించాలన్నారు. రెండవ దశ రీ సర్వే రికార్డులను పరిశీలించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. భూయజమానులు, అధికారులతో సర్వే అంశాలపై చర్చించారు. ఆమె వెంట తహశీల్దార్ కె.అజయ్‌బాబు, సర్పంచ్ ఇళ్ల శ్రీరామమూర్తి, మండల, గ్రామ సర్వే బందం, సచివాలయ సిబ్బంది, భూయజమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు..



హాస్టల్స్ నిర్వహణపై విసి సమీక్ష

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ మెన్ అండ్ ఉమెన్ హాస్టల్స్ నిర్వహణపై హాస్టల్స్ సిబ్బందితో విసి ప్రసన్నశ్రీ బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే ఆశయాలతో విద్యార్థులు తల్లిదండ్రులను విడిచిపెట్టి హాస్టల్స్‌లో చేరతారన్నారు. అటువంటి విద్యార్థులను ఆదరించాల్సిన సిబ్బంది కటువుగా వ్యవహరించడం సబబు కాదన్నారు. విద్యార్థుల మూలంగానే హాస్టల్స్ నడుస్తున్నాయనే విషయాన్ని సిబ్బంది దృష్టిలో పెట్టుకుని పని చేయాలన్నారు. ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటారో అదే విధంగా హాస్టల్స్‌ను కూడా పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. హాస్టల్స్‌లో అసౌకర్యాలను తొలగించి, విద్యార్థులకు చక్కని వాతావరణాన్ని అందించాలన్నారు. మెస్ ఫీజులు, ఇతర హాస్టల్స్ నిర్వహణ వ్యవహారాల్లో వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెన్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్ కె.శ్రీరమేష్, ఉమెన్స్ హాస్టల్ ఛీఫ్ వార్డెన్ కె.రమణేశ్వరి, సిస్టెంట్ వార్డెన్లు పాల్గొన్నారు.

ఓటర్లు అధికంగా ఉన్న పోలింగ్ బూత్‌లను గుర్తించాలి

ప్రజాశక్తి - గోపాలపురం

ఓటర్లు ఇబ్బందులు పడకుండా ఓటర్లు అధికంగా ఉన్న పోలింగ్ స్టేషన్లు గుర్తించాలని గోపాలపురం నియోజకవర్గం ఇఆర్ఒ పి.భాగ్యవతి రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయపార్టీల ప్రతినిధులను సమావేశాన్ని నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం 1,200 ఓటర్లు పైబడి ఉన్న పోలింగ్ స్టేషన్లను రెండుగా విభజిస్తామన్నారు. ఎనిమిది వందల పైబడి ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లను గుర్తించి ఓటర్లకు ఇబ్బంది కలగకుండా పక్క పోలింగ్ స్టేషన్లకు మార్పు చేస్తామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బిఎల్ఎలను నియమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.అజయ్‌బాబు, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

'హెల్పింగ్ హ్యాండ్స్' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - గోపాలపురం

మాట్లాడుతున్న ఆశీర్వాదం

ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఆరేళ్లుగా దొండపూడి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, ప్రతి ఒక్కరు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని కొండవీటి విద్యాసంస్థలు సెక్రటరీ, కరస్పాండెంట్ కొండవీటి ఆశీర్వాదం, గ్రామ పెద్దలు కొనియాడారు. బుధవారం మండలంలోని దొండపూడి గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ 7వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొండవీటి విద్యాసంస్థలు కరస్పాండెంట్ ఆశీర్వాదం హాజరై మాట్లాడారు. హెల్పింగ్ హ్యాండ్స్ సేవలను కొనియాడారు. రక్త దానాలు చేయడం, వైద్య శిబిరాల ఏర్పాటు, నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం, చలివేంద్రాల ఏర్పాటు, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం వంటివి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సంజీవని వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆకీరా ఆసుపత్రి ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం, శ్రీకర హాస్పటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులను నిర్వహించారు. 300 మందికి వైద్య సేవలు అందించారు. 50 మంది రక్తదాన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

బూరుగుపల్లికి గుర్తింపు ఇవ్వకుంటే రాజీనామా

ఉండ్రాజవరం : తమ నాయకుడు, మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావుకు టిడిపిలో సరైన గుర్తింపునివ్వాలని, లేకుంటే అన్ని పదవులకు రాజీనామాలు చేస్తామంటూ ద్వితీయ శ్రేణి నాయకులు బుధవారం టిడిపి విస్తతస్థాయి సమావేశంలో హెచ్చరికలు చేశారు. వేలువెన్నులో శేషారావు అధ్యక్షతన నిర్వహించిన ప్రజా వేదిక, టిడిపి నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశంలో ఉండ్రాజవరం, నిడదవోలు, పెరవలి మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత సామాజిక, గ్రామస్థాయి సమస్యలను తెలియజేయాలంటూ ప్రశ్నాపత్రం పంపిణీ చేశారు. టిడిపి నిడదవోలు టిడిపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, ఉండ్రాజవరంక్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్ మాట్లాడారు. పార్టీ కేడర్‌కు ఎటువంటి భరోసాను ఇవ్వలేకపోతున్నామని, తమ నాయకునికి సైతం పార్టీలో సరైన గుర్తింపు కొరవడిందని, పరిస్థితి ఇలాగే ఉంటే తమ పదవులకు రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు.ఉండ్రాజవరం మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ మాట్లాడుతూ ఏది ఏమైనా తమ నాయకుడు తమ గుండెల్లోనే కొలువై ఉంటాడన్నారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ అధినేతల మాటలను, కూటమి ధర్మాన్ని పాటించాలని సముదాయించారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి
రోడ్డుపై బంధువుల ఆందోళన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని వెంకటనగరం-కొత్తూరు రహదారిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. చింతలూరు గ్రామానికి చెందిన అన్నదమ్ములు నందవరపు వీరబాబు (20), నందవరపు కృష్ణ బైక్‌పై కొత్తూరు ఫంక్షన్ హాల్కి తిరిగి ఇంటికి వెళ్తుండగా వెంకటనగరం చెరువు సమీపంలో యుజి.పురం వైపు వెళ్తున్న బోర్ వెల్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నందవరపు వీరబాబు (20) తలకి తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనుక కుర్చున్న నందవరపు కృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన కృష్ణను 108 వాహనంలో ప్రత్తిపాడు సిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. ఈ నేపథ్యంలోనే మృతిని, క్షతగాత్రుని కుటుంబీకులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి రామచంద్రపురం

ద్రాక్షారామ-రామచంద్రపురం మెయిన్ రోడ్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి చెందాడు. కె.గంగవరం గ్రామానికి చెందిన పెద్దింశెట్టి కేశవ (36) అముజూరులో హెచ్‌పి గ్యాస్ గొడౌన్ నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి రామచంద్రపురం వైపు నుంచి బైకుపై వస్తుండగా లక్ష్మీ థియేటర్ వద్ద మరో బైకును ఢీకొట్టారు. దీంతో తీవ్ర గాయాలైన కేశవను కాకినాడ ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ బుధవారం మతి చెందినట్లు పోలీసులు తెలిపారు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

తగిన కార్యాచరణతోనే లక్ష్య సాధన : కలెక్టర్

జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం(కలెక్టరేట్)

లక్ష్య సాధనకు తగిన కార్యాచరణ అవసరమని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో జెసి చిన్నరాముడు, డిఆర్‌ఒ టి.సీతారామమూర్తిలతో కలిసి ఆమె సమావేశమయ్యారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో సీజనల్ టార్గెట్స్, హౌసింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు నెలవారీ పురోగతి మేరకు లక్ష్యాలను సాధించేందుకు సరైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి నెలా రాష్ట్ర స్థాయిలో కార్యదర్శి జిల్లా పురోగతిపై సమీక్ష నిర్వహిస్తున్నారన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ ఉపయోగించి విత్తనాలు, ఎరువులు పురుగు మందుల పిచికారీ, పంట మార్పిడి, నేచురల్ ఫార్మింగ్‌పై కేస్ స్టడీ చేయాలన్నారు. పంట మార్పిడి విధానాలు అమలు చేసే క్రమంలో విత్తనాలు పంపిణీ చేసే నాటి నుంచి దిగుబడి సాధించే వరకూ కేస్ స్టడీకి తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే గూగుల్ క్యాలెండర్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. మండల వారీగా చేపడుతున్న లక్ష్యం సాధనపై దృష్టి పెట్టాలన్నారు. మైన్స్ శాఖ ఆధ్వర్యంలో నెలకు 24 వేల మెట్రిక్ టన్నులు, వర్షాకాలం కోసం 18 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులోకి తీసుకుని రావడంపై దృష్టి పెట్టాలన్నారు. పశుకిసాన్ కార్డులు, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశుసంక్షేమ శాఖ, హార్టికల్చర్, పరిశ్రమల శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనిట్స్ గ్రౌండింగ్ వంటి అంశాలు నెల వారీగా, మండలాలు వారీగా వార్షిక ప్రణాళికను అనుసరించి చర్యలు తీసుకోవాలన్నారు. పిజిటి ట్రైబల్ గ్రూప్స్ కోసం ఆధార్ కార్డు జారీ, గృహాల గ్రౌండింగ్ వంటి అంశాలపై హౌసింగ్, ట్రైబల్ వెల్ఫేర్, గ్రామ వార్డు సచివాలయ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ భవనం, ప్రభుత్వ కార్యాలయ భవనాల్లో సోలార్ పవర్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ ప్రకారం కన్వర్జెన్స్ సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక అందించాలన్నారు. ప్రతి శనివారం హౌసింగ్ డే సందర్భంగా లబ్ధిదారులతో కలిసి స్టేజ్ కన్వర్షన్ దిశగా చొరవ చూపాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి శానిటేషన్ నిర్వహణ, ఆదాయ వనరులు పెంపు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు పనిచేయాలన్నారు. పబ్లిక్‌తో మాట్లాడి ప్రభుత్వ పథకాలు వివరించి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుతున్న సేవలు వివరించాలన్నారు. ప్రజా ప్రతినిధులతో కలిసి ఏప్రియల్ 21 స్కూల్ సందర్శన చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులు అమలు తీరును సమీక్షించాలన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి చిన్నరాముడు

జిల్లాలో 42 కిసాన్ డ్రోన్ యూనిట్ల ఏర్పాటు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో 42 కిసాన్ డ్రోన్ యూనిట్లను ఏర్పాటు చేసామని జెసి ఎస్.చిన్నరాముడు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డ్రోన్, వ్యవసాయ యంత్రాల బ్యాంకుల ఏర్పాటుపై వ్యవసాయ అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు చేపట్టడంలో భాగంగా డ్రోన్ యూనిట్ల ఏర్పాటు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 42 గ్రూపులను గుర్తించి, 19 గ్రూపులకు శిక్షణకు పంపామన్నారు. ఒక్కొక్క యూనిట్ ధర రూ.9.81లక్షలు ఉంటుందన్నారు. లబ్ధిదారులు వాటాగా రూ.5 లక్షలు చెల్లించేందుకు ముందుకు వచ్చే బృందాలకు మిగిలిన మొత్తం బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో యూనిట్స్ గ్రౌండింగ్ కోసం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముందుకు వచిందన్నారు. యూనిట్స్ గ్రౌండింగ్ అయిన తర్వాత రూ.7.84లక్షల సబ్సిడీ గ్రూప్ ఖాతాకు జమవుతుందన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు మాట్లాడుతూ, యూనిట్స్ గ్రౌండింగ్ అయిన తర్వాత సబ్సిడీ మొత్తం ఫార్మర్ గ్రూప్‌లోకి జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం పిఎస్.ప్రసాద్, డిఆర్‌డిఏ పీడీ ఎన్‌విఎస్.మూర్తి, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ యంత్రాల అందజేత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజవోలు మూడు పవర్ టిల్లర్లు, ఒక రోటోవేటర్, బ్యాటరీ స్ప్రేయర్లను రైతులకు ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రైతులను నట్టేట ముంచేసిందన్నారు. రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించకుండా, ధాన్యానికి సొమ్ములు చెల్లించకుండా నెలల తరబడి కాలయాపన చేసి ఇబ్బందులకు గురిచేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు బడ్జెట్ కేటాయింపులో పెద్ద పీట వేసిందన్నారు. వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై అందిస్తుందన్నారు. రైతు నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో డబ్బును చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మచ్చేటి ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, మార్ని వాసుదేవ్, ఎంపిడిఒ డి.శ్రీనివాసరావు, ఎఒ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శాంతకుమారి

అందరి సమన్వయంతో అభివృద్ధి జరగాలి

ప్రజాశక్తి-ఆలమూరు

అభివృద్ధి పనులు అందరి సమన్వయంతో నాణ్యతా ప్రామాణాలతో పారదర్శకంగా జరగాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల ప్రత్యేకాధికారి బి.శాంత కుమారి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన జరగాల్సిన సర్వసభ్య సమావేశం సభ్యుల వాకౌట్‌తో అర్ధాంతరంగా నిలిచిపోయింది. ఇందులో వైసిపి ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ ప్రకారం సమాచారం లేకుండా పనులు జరుగుతున్నాయని, వైసిపి కేడర్‌కు చెందిన ఎంపిపి సహా పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. దీంతో ఎంపిడిఒ ఎ.రాజు మాట్లాడుతూ ఎంపిపి, వైస్ ఎంపిపిలు అందుబాటులో లేనందున సమావేశాన్ని ముగించినట్లు తెలిపారు. అనంతరం ఎంపిడిఒ ఎ.రాజు, తహశీల్దారు కెజె.ప్రకాష్ బాబు సమక్షంలో అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులను జరుగుతున్న జరగబోయే అభివృద్ధిపై ఆరా తీశారు. అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, సిడిపిఒ ఎ.గజలక్ష్మి, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ లావణ్య, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సాయి కిషోర్, ఎపిఎం ధనరాజు, ఎపిఒ అరుణకుమారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగలక్ష్మి, అరుంధతి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ట్యాంకు నుంచి నీటి సరఫరాను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ

రాజమహేంద్రవరం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చియ్య చౌదరి సోమవారం ప్రారంభోత్సవాలు చేశారు. స్థానిక రాజీవ్‌నగర్‌లో రూ.1.08 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రెయినేజీ, రూ.42 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంఎల్‌ఎ గోరంట్ల మాట్లాడారు. ఇక్కడకు త్వరలోనే వ్యవసాయ కళాశాల రానుందన్నారు. రానున్న కాలంలో ఈ ప్రాంతం ప్రముఖమైన సెంటర్‌గా మారబోతుందన్నారు. అర్హులైన పేదలకు టిడ్కో గృహాలు అందిస్తామని, ఇళ్లను అద్దెకిచ్చిన, వేరే వారికి అమ్ముకున్న, అటువంటి వారికి కేటాయించిన ఇల్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం హైవే నుంచి ఎర్ర కొండను ఆనుకొని సాయిబాబా గుడి వరకు రూ.70 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. వడ్డెర్లకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి జి.వెంకట్రావు, నాయకులు పండూరి అప్పారావు, ఎం.శివప్రసాద్, వాసిరెడ్డి రాంబాబు, మార్ని వాసుదేవరావు, పి.ఏకబాబు, ఆళ్ల ఆనందరావు, తలారి మూర్తి, షేక్ హసీనా తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే నిర్మాణాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో నిర్మించనున్న భవనాలను నిబంధనలకనుగుణంగా నిర్మించుకోవాలని కమిషనర్ కేతన్ గార్గ్ సూచించారు. బుధవారం రాజమహేంద్రవరం పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కలిసి తాడితోట వద్ద ఉన్న హాస్పిటల్ ఆక్యుపెన్సీ బిల్డింగ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భవన యజమానికి రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్‌ను భవనం విస్తీర్ణం ప్రాతిపదికగా ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం బాలాజీపేటలోని ఒక గ్రేటెడ్ కమ్యూనిటీ బిల్డింగ్ ప్లానులు పరిశీలించారు. అనుమతులు వచ్చిన తరువాత మాత్రమే నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. జవహర్ లాల్ రోడ్లోని కమర్షియల్ బిల్డింగ్ సెల్లార్ అప్రూవల్ కొరకు క్షేత్ర స్థాయిలో ఫీజిబిలిటీ వెరిఫికేషన్ నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత కోరుకొండ రోడ్డును పరిశీలించారు. శానిటోరియం నుంచి కంబాలచెరువు వరకు చేపట్టిన పనులను పరిశీలించారు. తక్షణమే పర్మినెంట్ ఎంక్రోచ్‌మెంట్‌లను తొలగించి, రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. డ్రెయినేజీల్లో పూడికలు సత్వరమే తొలగించాలన్నారు.కోలమూరు గ్రామ పంచాయితీ పరిధిలోని ఎయిర్ పోర్ట్ రోడ్డులోని డ్రైయిన్‌పై ఆక్రమణలు తొలగించాలన్నారు. ఆయన వెంట అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, సిటీ ప్లానరు జి.కోటయ్య, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ ఎ.వినూత్న, ఎడిహెచ్ స్వాతి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, ఉన్నారు.

'రెట్రో సంశ్లేషణ'పై అతిథి ఉపన్యాసం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సుదీర్ఘ కాలం అధ్యా పకునిగా పనిచేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత, విశ్రాంత ప్రధానచార్యులు డా ఎంవి.రామకృష్ణారావు ఎంఎస్‌సి రసాయన శాస్త్ర విద్యార్థులకు 'రెట్రో సంశ్లేషణ" అనే అంశంపై బుధవారం అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఔషధ రంగంలో పరిశోధన, ఉపాధి అవకాశాలు, భవిష్యత్ ప్రణాళిక గురించి అవగాహన కల్పించారు. రెట్రో సంశ్లేషణ అంశంపై రాబోయే కాలంలో అనేక ఫలితాలు లభిస్తాయన్నారు. ముఖ్యంగా మానవాళికి సంభవిస్తున్న దీర్ఘ కాలిక వ్యాధులపై పరిశోధనలకు సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగ అధిపతి టి.శ్రీనివాసరావు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులు కీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని, విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రాజవోలు హై స్కూల్లో గోరంట్ల శాంతారాం జ్ఞాపకార్థం జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2.50లక్షలతో నూతనంగా నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును టిడిపి ఆరోగ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్‌తో కలిసి ఎంఎల్‌ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. తన సోదరుడు శాంతారాం పేరుతో ఆయన కుమారుడు గోరంట్ల రవిరామ్‌కిరణ్ బాస్కెట్ బాల్ కోర్టును చాలా సుందరంగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, మార్ని వాసుదేవ్, ఎంపిడిఒ డి.శ్రీనివాసరావు, హెచ్‌ఎం పి.రమాదేవి, నిమ్మలపూడి రామకృష్ణ, బొప్పన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగ్గిరెడ్డికి నాయకుల అభినందన

ఉప్పలగుప్తం : జిల్లాకు వైసిపి అధ్యక్షునిగా మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైసిపి అధ్యక్షుడు జగ్గిరెడ్డికి సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, వైసిపి నాయకులు అభినందనలు తెలిపారు. బుధవారం గోపాలపురంలోని జగ్గిరెడ్డి స్వగృహంలో జగ్గిరెడ్డికి చిన్నవరాజు నాయకులు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జగ్గిరెడ్డిని అభినందించిన వారిలో మునిపల్లి సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు మున్సిపల్ కౌన్సిలర్ చిత్రపు రామకృష్ణ, వైసిపి నాయకులు పోలిమాటి రామకృష్ణ, మధుర రమేష్, మట్టా రాము, మధుర ప్రసాద్ ఉన్నారు.

డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ

ప్రజాశక్తి - చాగల్లు

డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై అధికారులకు శిక్షణ కొనసాగు తుంది. రెండో రోజు అయిన బుధవారం తహశీల్దార్ ఎం.మెరికమ్మ, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి పాల్గొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించే ముందు తీసుకోవాల్సిన చర్యల, సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల స్థాయి, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ, స్త్రీ శిశుసంక్షేమ, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రికల్, విద్య, పోలీస్, తదితర శాఖల అధికారులు పాల్గొని యున్నారు.ఈ శిక్షణా కార్యక్రమాలు అనంతరము పంచాయతీ స్థాయిలో సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు.

తడిసిన ధాన్యంపై ఉప్పు ద్రావణం చల్లాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

అల్పపీడన వర్షాలకు రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం తడిస్తే దానికి ఉప్పు ద్రావణం పిచికారీ చేసి నిల్వ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారులు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తాము పండించినధాన్యం సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అరబెట్టుకున్న ధాన్యం తడిస్తే 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేస్తే మొలక రాకుండా నివారించవచ్చని అధికారులు వివరించారు. ఈ మేరకు కె.గంగవరం, దంగేరు, పాణింగపల్లి, కుందూరు గ్రామాల్లో రైతులు ఆరబెట్టుకున్న ధాన్యాన్ని వ్యవసాయాధికారులు మండల వ్యవసాయ సహాయ సంచాలకులు రంగారావు, మండల వ్యవసాయాధికారి బి.రవి, వ్యవసాయ సహాయకులు పావని తదితరులు పంటలను పరిశీలించారు. రైతులు తడిసిన పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు. మరో రెండు రోజులపాటు వరి కోతలను వాయిదా వేసుకోవాలని రైతులకు అధికారులు సూచించారు.

IN THE HON'BLE COURT OF V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT : VISAKHAPATNAM O.S.1221/2022

Between:
CANARA BANK,
(erstwhile Syndicate Bank)
Chinawaltair Branch,
Visakhapatnam ...Plaintiff
And
NR Travels, Rep by its Managing Partner Shri P Naresh & another ...Defendants

SUMMONS

To,
D-2: Sri Gadhi Ramesh,
S/o. Gadhi Apparao,
aged 49 years, Partner of NR Travels, resident of D.No.4-57, Kolimeru Nandivampu, East Godavari, Andhra Pradesh-533401.

Please take notice that the above named Plaintiff has filed O.S. 1221/2022 against you and another and the said matter is posted on **25-04-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble court either in person or through duly instructed Advocate on **25-04-2025** at **10.30 A.M** to answer all material questions, failing which the above suit will be heard and determined in your absence, and the Hon'ble court will proceed further in accordance with law.

(By Order of the Hon'ble Court)
Smt. **N. Nalini,** Advocate
Visakhapatnam, Cell: 9346308183.

దస్తావేజు పడిపోయినది

పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, ఏ.పి.యస్.పి. క్యాంప్, సర్పవరం, అవంతినగర్, డోరు నెం.5-186/బి రు కాపురస్తులు కొంచ వీరాస్వామి, **S/o.** కొంచ రామకృష్ణ గారి యొక్క ఒరిజినల్ క్రయ దస్తావేజు ఈ క్రింది నుదహరించబడినది పడిపోయినది.

Land షెడ్యూల్ వివరం

S.No.	Date of Doct.	Doc.No.	మండలం	గ్రామం	సర్వే నెంబరు	Extent A.C
1	10-01-2008	36/2008	కిర్లంపూడి	ముక్కొల్లు	487/2, 487/3	2-47

ప్రయాణం చేయు సమయంలో మార్గమధ్యలో పడిపోయినదని తెలియజేసి యున్నారు. ప్రస్తుతం వీరు రైతు నేస్తం Loan నిమిత్తం ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ, పిఠాపురం బ్రాంచ్‌లో Loan కొరకు నకలు కాపీపై దరఖాస్తు చేసియున్నారు. కావున దీనిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యడల 7 రోజులలో మాకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము. దీనికి భిన్నముగా ఏమి జరిగిననూ మేము తీసుకొనబడు సివిల్, క్రిమినల్ చర్యలకు పూర్తిగా బాధ్యులు అగుదురనియు ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

పిఠాపురం
16-04-2025 ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ కాకినాడ, పిఠాపురం బ్రాంచ్

CHANGE OF NAME

I, **DONTAMSETTI SANTOSHI KUMARI,** W/o. Venkata Raju, D.No. 80-22-15/6, Jayasree Gardens, 4th Street, Rajahmundry, E.G.Distrct, A.P., PIN: 533101, I have changed my name from DONTAMSETTI SANTHOSH KUMARI (Old Name) to **DONTAMSETTI SANTOSHI KUMARI** (New Name). Hence forth Iam being called **DONTAMSETTI SANTOSHI KUMARI,** W/o. Venkata Raju, for all purpose.

పడిపోయినవి

పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామానికి చెందిన అడ్డగర్ల గుణ వంశీ, S/o. సురేంద్రనాథ్ తెలియజేయునది ఏమనగా, నా స్టడీస్‌కు సంబంధించిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల లిస్ట్‌లు జిరాక్స్ నిమిత్తం ది. 01-4-2025వ తేదీన పెద్దాపురం తీసుకుని వెడుతుండగా పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు: అడ్డగర్ల గుణ వంశీ
S/o. సురేంద్రనాథ్, కాండ్రకోట
పెద్దాపురం మండలం
సెల్: 8985957279

డిగ్రీ సర్టిఫికెట్ పడిపోయినది

అమలాపురం పట్టణం, సూర్య నగర్‌కి, చెందిన కుడుపూడి ఆది కిషోర్‌కు సంబంధించిన బీఎస్సీ డిగ్రీ ఒరిజినల్ & ప్రొవిజినల్ సర్టిఫికెట్ ది. 07-04-2025 తేదీన అమలాపురం గడియార స్తంభం సెంటర్‌కు ఆటోలో వెళ్ళుతుండగా పడిపోయినది. డిగ్రీ ఒరిజినల్ సీరియల్ నెంబర్: **71459,** రిజిష్టర్ నెంబర్: **99003105.** దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

కుడుపూడి ఆదికిషోర్
S/o. స్వామి శెట్టి, డో.నెం. 5-4-29/4/1
సూర్య నగర్, అమలాపురం
సెల్: 8500823368, 7702100691

పాస్‌పోర్ట్ పడిపోయినది

తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, రఘుదేవపురం, వడ్డీలపేట, డోర్ నెంబర్ 13-109 కాపురస్తులు సిబేరు సత్యం గారి కుమారుడు సిబేరు చిన్న నారాయుడు యావన్మందికి తెలియజేస్తున్నది ఏమనగా, నా యెక్క పాస్‌పోర్ట్ **G 6836687,** తేది. 03-02-2025 న సీతానగరం నుండి రాజమండ్రి వెళుతుండగా మార్గమధ్యంలో పాస్‌పోర్ట్ పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

సిబేరు చిన్న నారాయణ
S/o. సత్యం, డోర్ నెం. 13-109,
వడ్డీలపేట, రఘుదేవపురం, సీతానగరం
మండలం, తూర్పుగోదావరి జిల్లా,
పిన్ కోడ్: 533287, సెల్ : 8919650915

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD. O.S.No.447 of 2023

Between:
Union Bank of India,
[A Govt. of India undertaking]
[formerly] Andhra Bank Credit card Division rep. by its, Senior Manager Koti, Sultan Bazar, Hyderabad.
...Plaintiff.
And
Smt. Mahalakshmi Nandika, W/o Mr.Sathi Raju, Aged 56yrs, Occ: Private, D.No.5-177, Kothapeta Qarry Road, Davaleswaram, Rajamundry-533124.
..Defendant.

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No.447 of 2023 on the file of Hon'ble XXI Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs.1,65,689.65 pertaining to your credit card no. 4511-50xx-xxxx-2017. You are therefore directed to appear in person or through Advocate on-18.06.2025 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.NAGARAJ.
V.V.S.ANNARAM
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18, Chikkadapalli, Hyderabad. Cell:98496-66587

వేలం ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఈ.పి. నెం. 7/2025
ఓ.యస్. నెం. 72/2018

Between:
కర్రి శ్రీధర్ రెడ్డి **-డిక్రీ హోల్డర్**
మరియు
కొత్త చలపతిరావు, (తండ్రి) మంగరాజు, హిందువు, వయస్సు 57 సంగులు, డోరు నెం. 78-16-22, శ్యామలానగర్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. **-జె.డి.ఆర్**

పై నెంబరు డిక్రీ బాకీకి జడ్జిమెంట్ డెటార్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టు వారు సమక్షములో **ది. 01-05-2025 తేదీన ఉదయం 10.30 గంటల లగాయితు** బహిరంగ వేలము జరుపబడును. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవచ్చును. మిగతా వివరములకు డిక్రీ హోల్డరు గారి అడ్వకేటు ఆఫీసు నందు గాని, పై కోర్టు నజారతు ఆఫీసు నందు గాని తెలియజేయబడును.

వేలం కాబడు షెడ్యూలు ఆస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, కోలమూరు గ్రామం, కోలమూరు గ్రామపంచాయతీ, రాజమండ్రి సబ్-రిజిస్ట్రీలో చేరిన రిజాయితీ మెరక ఆర్.యస్. నెం. 733/1బి, 733/1సి యందు పి.ఆర్. నెం. 116/84 ద్వారా అప్రూవల్ పొందిన లే-అవటు దాఖలా ప్లాటు నెం. 3 యందు చుగు 250 లు ఖాళీ నివేశ్న స్థలముకు హద్దులు, వివరము.

తూర్పు: *రోడ్డు - అ. 45 లు.* ***దక్షిణం:*** *రోడ్డు - అ. 50 లు.* ***పడమర:*** *ప్లాటు నెం. 5 రు స్థలము - అ. 45 లు,* ***ఉత్తరం:*** *ప్లాటు నెం. 4 రు స్థలము - అ. 50 లు.*
సదరు హద్దుల మధ్య గల చుగు 250 లు ఖాళీ నివేశ్న స్థలము, అందు మామూలు ఈజిమెంటు హక్కులతో సహా.

డిక్రీ హోల్డరు విలువ : రూ. 10,00,000/-
అమీనా కిమ్మత్తు : రూ. 12,50,000/-
జె.డి.ఆర్ కిమ్మత్తు: ఇవ్వలేదు
మార్కెట్టు విలువ : రూ. 25,00,000/- లు నిర్ణయించడమైనది.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్
డోరు నెం. 86-11-11/1
రాజమహేంద్రవరం వాడ్రేవునగర్, తిలక్ రోడ్డు
ది.15-4-25 రాజమహేంద్రవరం

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి. నెం. 8/2025

పార్టీలు:
బల్లెన నారాయణరావు **-పిటీషనరు**
మరియు

1. పుక్కళ్ళ రామచంద్రరావు, (తండ్రి): రాము, హిందువు, వయస్సు 43 సంగులు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
2. పుక్కళ్ళ సీమ దేవి, (భర్త) రామచంద్రరావు, హిందువు, వయస్సు 30 సంగులు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
3. పుక్కళ్ళ లాస్య ప్రియ, (తండ్రి) రామచంద్రరావు, హిందువు, వయస్సు 11 సంగులు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
4. పుక్కళ్ళ లావణ్య ప్రియ, (తండ్రి) రామచంద్రరావు, హిందువు, వయస్సు 9 సంగులు, డోరు నెం. 4-32, వాడపేట, భూలోకమ్మ గుడి దగ్గర, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
(రెస్పాండెంటులు 3 & 4 వార్లు మైనర్లు అయినందున గార్డియన్ 2వ రెస్పాండెంటు, పుక్కళ్ళ సీమ దేవి)
5. ది అఫీషియల్ రిసీవర్, జిల్లా కోర్టు కాంపౌండ్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా **-రెస్పాండెటులు**

పై పిటీషనరు 1వ రెస్పాండెంటును ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన ఇన్సాల్వెన్సీ పిటీషను పై కోర్టులో ది. 06-05-2025వ తేదీకు వాయిదా అయి వున్నది. కావున పై పిటీషనులో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు ఎదుట **ది. 06-05-2025వ తేదీ ఉదయం గంగు 10.30 నిగులకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై పిటీషను పిటీషనరు తరపున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్
డోరు నెం. 86-11-11/1
రాజమహేంద్రవరం వాడ్రేవునగర్, తిలక్ రోడ్డు
ది.15-4-25 రాజమహేంద్రవరం

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్
ఐ.ఎ.నెం.380/2023

బిట్వీన్ :-
గద్దే వరలక్ష్మి ... **వాది**
మరియు
చావా లక్ష్మి (డైడ్) వగైరా ... **ప్రతివాది**
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త. తెలీదు, వ.43సంగులు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పసిల శ్రీనివాస్, తండ్రి. లేటు సత్యనారాయణ, వ.25సంగులు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పసిల జగదీష్‌కుమార్, తండ్రి.లేటు సత్యనారాయణ, వ.23సంగులు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా **Abatemet** ని **setaside** చేయుటకు గాను సదరు పిటీషనులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నారు. సదరు దావా ది.21-4-2025కి వాయిదా అయివున్నది. మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది.21-04-2025**వ తేదీన **గం.10:30ని**గులకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియ జేయడమైనది.

సి.హెచ్. కనకదుర్గారావు, అడ్వకేట్
సి.హెచ్. చంద్రశేఖర్, అడ్వకేట్
డోర్.నెం.16-10-16, కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా.

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్
ఐ.ఎ.నెం.381/2023

బిట్వీన్ :-
గద్దే వరలక్ష్మి ... **వాది**
మరియు
చావా లక్ష్మి (డైడ్) వగైరా ... **ప్రతివాది**
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త. తెలీదు, వ.43సంగులు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పసిల శ్రీనివాస్, తండ్రి. లేటు సత్యనారాయణ, వ.25సంగులు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పసిల జగదీష్‌కుమార్, తండ్రి.లేటు సత్యనారాయణ, వ.23సంగులు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా సదరు పిటీషనులో కోర్టువారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నారు. సదరు దావా ది.21-4-2025కి వాయిదా అయివున్నది. మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది.21-04-2025**వ తేదీన **గం.10:30ని**గులకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియ జేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సి.హెచ్. కనకదుర్గారావు, అడ్వకేట్
సి.హెచ్. చంద్రశేఖర్, అడ్వకేట్
డోర్.నెం.16-10-16, కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా.

మహారాజశ్రీ పెద్దాపురం ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.109/2016 ఇన్
ఐ.ఎ.నెం.379/2023

బిట్వీన్ :-
గద్దే వరలక్ష్మి ... **వాది**
మరియు
చావా లక్ష్మి (డైడ్) వగైరా ... **ప్రతివాది**
ఆర్-5 నల్లూరి ధనలక్ష్మి, భర్త. తెలీదు, వ.43సంగులు, గోలివారి వీధి, పెద్దాపురం.
ఆర్-10 పసిల శ్రీనివాస్, తండ్రి. లేటు సత్యనారాయణ, వ.25సంగులు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11 పసిల జగదీష్‌కుమార్, తండ్రి.లేటు సత్యనారాయణ, వ.23సంగులు, డోర్.నెం.1-137, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా 490 రోజులు **Delay Condone** చేయుటకు సదరు పిటీషనులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక, కాలయాపన చేస్తున్నారు. సదరు దావా ది.21-4-2025కి వాయిదా అయివున్నది. మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది.21-04-2025**వ తేదీన **గం.10:30ని**గులకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియ జేయడమైనది.

సి.హెచ్. కనకదుర్గారావు, అడ్వకేట్
సి.హెచ్. చంద్రశేఖర్, అడ్వకేట్
డోర్.నెం.16-10-16, కబాడి వీధి,
పెద్దాపురం-533 437, కాకినాడ జిల్లా.